## నైతిక అభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి : డిప్యూటీ సీఎం



సాలూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర స్థానిక పెద్ద వీధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతు దళితుల కోసం ఎంతో ఆలోచించి రా జ్యాంగం రాసిన విధానాల వల్ల నేను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎంగా పదవిని పొందానని అంబేద్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేశపు రోగతిలో మహిళల ఉన్నతిపై ఆధారపడి ఉన్నదని వారి హక్కులను కాపాడారన్నారు. 1955లో హిందూ కోడ్ ప్ర కారం స్త్రీల హక్కు విడాకులు,భరణం, తండ్రి ఆస్తిలో కొడుకులకు సమానంగా ఆస్తి హక్కు పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెడితే అప్పటి మంత్రివర్గం వ్యతిరేకించిందని మంత్రి పదవికి రాజీనామా చేసిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అనేక సంస్కరణలు చేసి ఇప్పటికీ భారతదేశంలో గొప్ప వ్యక్తిగా అందరి మనసు ల్లో నిండిపోయారని స్పష్టం చేశారు. వైకాపా రాష్ట్ర నాయకులు జర్జాపు ఈ శ్వరరావు, సూరిబాబు, కౌన్సిలర్ గొల్లపల్లి.వరప్రసాద్, డైరెక్టర్ పిరిడి.రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్థికాభ్యున్నతికి తోడ్పడాలి!



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : జిల్లాలో ఆర్థికాభున్నతికి బ్యాంకులు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బ్యాంకర్లను ఆదేశించారు. బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్థిక ప్రగతి రావాలని ఇందుకు బ్యాంకులు సానుకూల దృక్పథంతో ఉండాలని పేర్కొన్నారు. రుణాల మంజూరు వేగవంతం చేయాలని ఔత్సాహికులను ప్రోత్సహించాలని సూచించారు. బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసి ప్రజలకు బ్యాంకుల సేవలు దగ్గర చేయాలని ఆయన సూచించారు. సంబంధిత శాఖలు సైతం యూనిట్ల ఏర్పాటులో జాప్యం చేయరాదని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులను సకాలంలో గుర్తించి బ్యాంకుల నుండి రుణాలు మంజూరుకు సమన్వయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో పాడి ఆవుల యూనిట్లు, చేపల యూనిట్లను ఏర్పాటు చేయడంలో సంబంధిత శాఖలు వేగంగా స్పందించాలని ఆయన అన్నారు. రైతుల ఆదాయం పెరగాలని కుటుంబాలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. స్టాండ్ అప్ ఇండియా, స్వనిధి, పి.ఎం.ఇ.జి.పి తదితర కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ ప్రాదాన్యత రంగాలకు సెప్టెంబరు నెలాఖరుకు రూ.186.43 కోట్లు లక్ష్యం కాగా రూ.113 కోట్లను, ప్రాదాన్యత లేని రంగాలకు రూ.39 కోట్లకు గాను రూ.41 కోట్లను వెరసి రూ.225.59 కోట్లకు గాను రూ.154 కోట్లను రుణాలుగా అందించడం జరిగిందని వివరించారు. ఇందులో వ్యవసాయానికి రూ.106 కోట్లకు గాను రూ.63 కోట్లను అందించడం జరిగిందని ఆయన చెప్పారు. జియ్యమ్మ వలస, కొమరాడ, కురుపాం, పాచిపెంట, భామిని మండలాల్లో జనాభాకు తగిన విధంగా బ్యాంకింగ్ సేవలు అందించుటకు ఆరు శాఖలను ఏర్పాటు చేయాల్సి ఉందని, బ్యాంకు నియంత్రణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నాగ ప్రవీణ్, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి నాగార్జున, ఎస్.బి.ఐ, యు.బి.ఐ, ఎపిజివిబి కంట్రోలర్లు వరుసగా వెంకటేష్ దేశాయ్, సభ్యసాచి దాస్, బి.రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎల్ క్రికెట్ పోటీల లోగో ఆవిష్కరణ



విజయనగరం (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిఎంఎస్ చైర్పర్సన్ డాక్టర్ అవనాపు భావన సారధ్యంలో నిర్వహించే జగనన్న ప్రీమియర్ లీగ్ (జెపిఎల్) క్రికెట్ టోర్నీ పోస్టర్లను విజయవాడలో పార్టీ నేతల చేతులమీదుగా విడుదల చేశారు. వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి రెడ్డి, విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పోస్టర్‌ను ఆవిష్కరించారు. విజయనగరంలో 50 టీములతో జెపిఎల్ పేరిట నిర్వహిస్తున్న ఈ టోర్నీలో విన్నర్స్‌కు రూ.50 వేలు, రన్నర్స్‌కు రూ.25 వేలు నగదు బహుమతి అందిస్తున్నట్లు అవనాపు విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని పార్టీ నాయకులు అభినందించారు.

## ఎస్ఇబి ఆధ్వర్యంలో పట్టబడిన వాహనాలు వేలం



బొబ్బిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ బొబ్బిలి అద్వర్యంలో పట్టబడ్డ వాహనాలు వేలం వేస్తున్న ట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జైభీమ్ తెలియజేసారు. ఈ కార్యక్రమం వివిధ కేసులలో పట్టుబడ్డ వాహానాలు ఉన్నతాదికార్లు ఆదేశాలతో వేలం శనివారం కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ శైలజారాణి ఆధ్వర్యంలో నిర్వహిచనున్నామని ఔత్సాహికులు అందరు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. అనంతరం అంబేద్కర్ 66వ వర్దంతి సందర్భంగా కార్యాలయం ఆవరణలో చిత్రపటానికి పూలమావేసి అంజలి ఘటించారు.

## ఇదేం ఖర్మ కార్యక్రమం



రామభద్రపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త : రామభద్రపురం మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బేబీ నాయన, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరసాడ - మురగడాం బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

బలిజిపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం అరసాడ - మురగడాం గ్రామాల మద్యలో సువర్ణముఖీనదిపై బ్రిడ్జి నిర్మాణంకు ప్రతిపాధనలు పెట్టినట్లు ఆర్అండ్‌బి ఏఇ రాజేంద్రకుమార్ తెలియజేసారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం కు శివారు మండలం బలిజిపేట అక్కడ నుంచి జిల్లా కేంద్రానికి వెళ్ళా లంటే బొబ్బిలి మీదుగా పార్వతీపురం వెల్లవలసి వస్తుందని , సీతానగం బ్రిడ్జికు ఏమైన అవాంతరాలు జరుగితేరెండు రాష్ట్రాలు వాహనరాదులు నానాఆవస్థలు పడవలసివస్తుందని అక్కడ బడల ప్రజలు అంటున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని స్థానిక డైనమిక్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చొరవతో అరసాడ-మురగడాం మద్యలో నాటు పడవ ప్రాయాణాలును నిరోదించాలన్న దృడ సంకల్పం తో సువర్ణముఖీనదికి బ్రిడ్జి నిర్మాణంకు ఇంజనీరింగ్అధికార్లుకు ప్రతిపాధనలకు ఆదేశించారు. రూ 40కోట్లురూపాయులుతో ప్రతిపాదనలు పంపామని ఆర్ండ్‌బి ఇంజనీరు రాజేంద్ర కుమార్ తెలియజేసారు. దీనిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్దతీసుకొని శతాబ్దాల కలసాకారం చేసారని ఇక్కడ 16 గ్రామాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. దీనివలన భహుముఖలాభం చేకూరుతుందని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి



బాడంగి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి. స్థానిక ఎతికాన సమీపము గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష మహిళా వెల్ఫేరసొసైటీ అధ్యక్షురాలు డి లక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అప్పుడే ఆయన యొక్క ఆలోచనలు ప్రతి వ్యక్తికి సమాజానికి ఉపయోగపడతాయని ఆమె అన్నారు. అకౌంటెంట్ శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆచరించాలని అప్పుడే భారత రాజ్యాంగాన్ని అందరం గౌరవించడం జరుగుతుందని తెలిపారు. దీక్ష సిబ్బంది ఆయనకు ఘనంగా వర్ధంతిని జరిపారు.

## 8న ఉచిత ఉపకరణాల పంపిణీకై దివ్యాంగ విద్యార్థులు ఎంపిక

గరివిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : ఈ నెల 8న స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి సంబంధించి ఎంపిక, నిర్ధారణ శిబిరం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి పి.రామారావు తెలిపారు. జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహించే శిబిరానికి 8వతేదీన ఉదయం 10 గంటలకు దివ్యాంగ విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. 5 నుంచి 18 ఏళ్ళు వయస్సు కలిగిన దివ్యాంగ విద్యార్థులు అర్హులన్నారు. దివ్యాంగ విద్యార్థులతో హాజరయ్యే వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు ఉచిత భోజన సౌకర్యం, రవాణా చార్జీలు చెల్లిస్తారన్నారు. గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం మండలాలకు చెందిన ఆయా పాఠశాలల విద్యార్థులు హాజరవ్వాలన్నారు. శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికేట్, రేషన్‌కార్డు, రెండేసి జెరాక్స్ కాపీలు తీసుకురావాలని తెలిపారు. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలో కూడా సమర్పించాలని ఎంఇఒ చెప్పారు. ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్స్, వినికిడి యంత్రాలు తదితర పరికరాలు అందించేందుకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌టి జి.వి రంగారావు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో ఇదేం ఖర్మ : నిమ్మక జయకృష్ణ



సీతంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త: వైకాపా పాలనలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని కుసిమి పరిధిలోని కుసిమి,కుసిమిగూడ గ్రామాల్లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నేటికి మూడున్నరేళ్ల గడుస్తున్న రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం గట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నిమ్మక నాగేశ్వర రావు, బి.సుబ్బారావు, స్వామినాయుడు, గేదెల కాంతారావు, చందర్రావు, సవర క్రిష్ణ, లక్ష్మణరావు, చంద్రశేఖర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



పాలకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త : ఈనెల 12, 13 ఈతేదీల్లో విజయనగరం జిల్లాలో జరగనున్న సిఐటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి దావాల రమణా రావు పిలుపునిచ్చారు. మంగళవారం పాలకొండలో మహాసభల పోస్టర్లను సిఐటియు నాయకులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు, పదవీవిరమణ బెనిఫిట్స్ ఉద్యోగభద్రత, సంక్షేమ పథకాల వర్తింపు తదితర సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక ఈ మహా సభల్లో వుంటుందన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల ప్రతినిధులు కె.గౌరీశ్వరి, టి.శారద, పి.శ్రీదేవి, సూర్యకళ, గౌతమి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా అధికారులను అడ్డుకుంటే సుప్రీమ్ కోర్టులో కేసు



– అడ్వకేట్ రేగు మహేశ్వరరావు

సాలూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త : సాలూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న వివాదస్పద కోటియా గ్రామాలకు సంబంధించి ఆంధ్రా ఒడిశా రాష్ట్రంతో 1968 నుంచి సుప్రీం కోర్ట్‌లో వివాదం నడుస్తోందని, రెండు రాష్ట్రల ప్రభుత్వాలు రాజీ చేసుకోవలసిందిగా సుప్రీమ్ కోర్ట్ ఆదేశించడం జరిగిందని కానీ ఆ 21 గ్రామాల సర్పంచులు, మెంబర్లు, ప్రజలు అందరూ కలసి మేం అందరం ఆంధ్రలో కలిసి ఉంటామని సుప్రీం కోర్ట్‌కు ఆగ్రహించడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల న్యాయ సలహాదారుడు, అడ్వకేట్ రేగు మహేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన మాట్లాడుతూ గతంలో సుప్రీం కోర్టు డబ్ల్యూపి 113/2022 పిటీషన్ హైకోర్టు ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు రాజీ చేసుకోమని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు దగ్గర కేసు పెండింగ్‌లో ఉండడం వల్ల ఒడిశా ప్రభుత్వం ఆంధ్ర అధికారులను కొఠియా గ్రామాలకు రావద్దని చెప్పడం కోర్టు ధిక్కరణ క్రింద భావించవలసి వస్తోందన్నారు. అందుచేత ఒడిశా అధికారాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారాలను అడ్డుకుంటే ఒడిశా అధికారులపై సుప్రీం కోర్టులో కేసు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సర్వశిక్షా అభియాన్ జిల్లా అధికారిపై విచారణ..!

– డిఇఓ కార్యాలయంలో విచారణ చేపట్టిన ఆర్‌జెడి

విజయనగరం కలెక్టరేట్,డిసెంబర్ 6 ప్రభాతవార్త: సర్వశిక్షా అభియాన్‌లో చోటు చేసుకున్న అక్రమాలు,అవకతవకలపై ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో ఆశాఖ ప్రక్షాళనకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల గత కొంతకాలంగా ఆశాఖ ఉన్నతాధికారులపై పలు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఆ శాఖలో జిల్లా ఉన్నతాధికారులు నిధులను పక్కదారి పట్టించారన్న విమర్శలు చోటు చేసుకున్న విషయం విదితమే. పలుమార్లు ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. ముఖ్యంగా ఎస్ఎస్ఎ ఎపిసి స్వామినాయుడు,ఎపిఓ గోపి చంద్‌ల పాత్రపై ఆరోపణలు చేస్తూ పలువురు సిబ్బంది రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దరిమిలా దీనిపై చర్యలు తీసుకోవాలని ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఆ మేరకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జ్యోతికుమారి సంస్థాగతంగా విచారణ చేపట్టారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి హాజరైన సర్వశిక్షా అభియాన్ జిల్లా ఉన్నతాధికారి స్వామినాయుడు తదితరులను పలు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో డిఇఓ లింగేశ్వరరెడ్డి ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి



సంతకవిటి (ప్రభాత వార్త) : నవ భారత రాజ్యంగ నిర్మాత, బడుగుల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేద్కం వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో గల అంబేద్కం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సులోచనారాణి, ఎంఆర్ఓ శాంతికుమారి, ఎస్ఐ జనార్ధనరావు, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 07 డిసెంబర్ 2022

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన



విజయనగరం (ప్రభాత వార్త) : స్థానిక కోట జంక్షన్ వద్దగల ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంక్‌లో విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లాలో రక్తం నిల్వలు కొరత కారణంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన గోవిందపురం సర్పంచ్ అప్పల రాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని, ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన అందరూ కూడా రక్తదానం చేయొచ్చని తెలియజేశారు. సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 76 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. సేకరించిన రక్త నిల్వలు ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంక్‌కి అందజేశారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులకు చిరు సత్కారం చేశారు. యునైటెడ్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు సమాజం కోసం ప్రతి నెల రక్తనిధి క్యాంపులను పెడుతున్నారని, దీని ద్వారా జిల్లాలో రక్త కొరత ఉండడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, విజయ్, వంశీ, కళ్యాణ్, వినయ్, వికాస్, జి.చిరంజీవి ఆర్ఎంపి ఫౌండేషన్ అధ్యక్షులు, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు వేయాలి : ఎంపీపీ



వీరఘట్టం, డిసెంబర్ 6 ప్రభాతవార్త : పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు వేసుకోవాలని ఎంపీపీ దమల పాటి వెంకటరమణ నాయుడు సర్పంచ్‌లకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లతో ఏర్పాటు చేసిన ప్రణాళిక తయారీపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి మన చేతిలో ఉంది కనుక ప్రణాళికలు వేసుకుని పంచాయతీలను అభివృద్ధిపథంలోకి తీసుకు వెళ్లాలన్నారు. స్థానిక జెడ్పీటిసి జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేకూరే విధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేయాలని సర్పంచ్‌లకు ఆదేశించారు. గుర్తిం చిన పనులన్నీ అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎ.ప్రభాకర రావు, సర్పంచ్‌లు పి.గౌరమ్మ, ఉదయాన సూర్యనారాయణ, మాచర్ల ఉమామహేశ్వరరావు, ఎంపిటిసిలు ఎన్.కన్నామని, మంతిని హేమలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబఖండి పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన



రేగిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : మండలంలోని అంబఖండి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో 8, 9, 10 తరగ తుల విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, ప్రధానమంత్రి సురక్ష బీమా, డిజిటల్ లావాదేవీల గూరించి మ్యాజిక్‌షో, హాస్య చలోక్తులు, కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అనం తరం విద్యార్థులతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ ఈశ్వరరావు, అకౌంటెంట్ ఈశ్వరరావులు మాట్లాడుతూ సైబర్ నేరాలు చాలా ఎక్కువగా ఉన్నాయని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష బీమా, డిజిటల్ లావాదేవీలు గూర్చి విద్యార్థులకు అర్ధమయ్యేలా వివరణ ఇచ్చారు. వీటిపై ఎటు వంటి సందేహాలు ఉన్న తమ కార్యాలయానికి వస్తే మరింత పూర్తి సమాచారం అందజేస్తామని తెలిపారు. ఎపిజివిబి అకౌంటెంట్ ఈవ్వరరావు, బ్యాంకు మిత్ర పుర్లి వైకుంఠ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు : జామి రాజు



విజయనగరం (ప్రభాత వార్త) : నవ భారత రాజ్యంగ నిర్మాత భారతరత్న డాబిఆర్ అంబేద్కర్ అందరివాడని ద్వారపూడి జైభీమ్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు జామి రాజు అన్నారు. మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ద్వారపూడిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను చూస్తే ఈ దేశంలో ఎందరో ప్రజల హక్కుల కోసం, ఎన్నో వర్గాల ఆత్మ గౌరవం కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప మానవతావాది అని, తన జీవితాన్ని పీడిత ప్రజల హక్కుల సాధన కోసం అంకితం చేసి తను సర్వస్వము కోల్పోయి ప్రజలకు హక్కులు సాధించి పెట్టిన త్యాగదనుడని కొనియాడారు. ప్రతీ ఒక్కరికి సమాన అవకాశాలను రాజ్యాంగంలో కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంకపల్లి బంగార్రాజు, ఎజ్జల రాజు, బెల్లాన రవి కుమార్, దేబారికి చిరంజీవి, బాతు కుమార్ స్వామి, తాడి వర్ధన్, వగల గణేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### స్పోకెన్ ఇంగ్లీషు నోడల్ ఆఫీసర్‌గా ఎంపికైన

## సూర్ జయకృష్ణకు ఘనంగా వీడ్కోలు



వంగర, డిసెంబర్ 6 ప్రభాతవార్త : వంగర జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇంతవరకూ ఇంగ్లీష్‌ఉపాద్యాయులు సూర జయకృష్ణకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మంగళ వారం వంగర హైస్కూల్లో సన్మాన, వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో (లిప్ ) భాగంగా ఆరో తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ టీచర్స్ హ్యాండ్ బుక్(ఎస్ సిఇఆర్‌టి) రచయితగా, పేరు పొందిన ఈ యన స్పోకెన్ ఇంగ్లీష్‌కు మన్యం, పార్వతీపురం జిల్లాకు నోడల్ అధికారిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంగర ఆంగ్ల ఉపాధ్యాయులు సూరజయకృష్ణ సెలెక్ట్ అయినందుకు, వంగర మండల విద్యాశాఖ వారు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంగర మండల డిటి బి.సుందరరావు వంగర మండలం ఎంపిడివో కార్యాలయ సూపరింటెంట్ త్రినాథ్ వంగర ఎంఈఓ యాగటి దుర్గారావు, వంగర మండలం నోడల్ హెచ్ఎం నాగభూషణ్ దొర, వంగర హైస్కూల్ హెచ్ఎం రమణమ్మ ఉపాధ్యాయ సిబ్బంది, కేవీబీవీస్కూల్ ఇన్‌ఛార్జ్ ఎస్ఓ రోహిణి పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 7 డిసెంబర్ 2022






## బీసీలకు అండదండగా జగన్ ప్రభుత్వం : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

దేశంలో బీసీ కులాల జగగణన డిమాండ్‌కు పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు, అత్యున్నత న్యాయ వ్యవస్థలో బీసీలకు రిజర్వేషన్ కల్పించడాన్ని వైఎస్సార కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్ధతు తెలుపుతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలు వెల్లడించారు. ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో జీరో అవర్‌లో తాను మొట్టమొదటిగా లేవనెత్తే అంశం ఇదేనని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధిని ప్రోత్సహించడమే భారతదేశం వంటి సంక్షేమ రాజ్యాల ముఖ్య కర్తవ్యమని అన్నారు. వెనుకబడిన కులాలే వెన్నుముక అన్న నినాదంతో నేడు విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయహో బీసీ మహాసభకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీకి చెందిన ముఖ్యనేతలతో కలిసి మంగళవారం సాయంత్రం విజయసాయిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు, సలహాలు చేశారు. చంద్రబాబు ప్రధాని వెనుక పరిగెత్తుకుంటూ వెళ్తే సంస్కారం కొద్ది ఆయన పలకరించారని, బాబూ చేసిన హేళన, తిట్టిన తిట్లు మర్చి పోయేంత మతిమరుపు ఆయనకు లేదని అన్నారు. నిమిషం ఎదురుగా నిల్చుంటే ఎల్లో మీడియా ఎన్నో కట్టు కథలు అల్లుతోందన్నారు.

### జయహో బిసి మహాసభకు
## బయల్దేరిన మాడుగుల శ్రేణులు



అల్లిపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

బిసి మహాసభకు మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో బిసి సామాజిక వర్గ సభ్యులు బయల్దేరారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిలుపుమేరకు సభను జయప్రదం చేసే లక్ష్యంగా, వైసీపీ ప్రభుత్వ పాలన ద్వారానే అన్ని వర్గాల వారికి అభివృద్ధి అనే నినాదంతో 22 బస్సులలో వేలాదిగా ప్రజలు కదిలారు.



# వైద్య వృత్తి ప్రత్యేకమైనది..

### రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ -ముగిసిన డా. టి20 ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు





అల్లిపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

క్రీడల ద్వారా మానసిక శారీరక ఉల్లాసాన్ని పొందవచ్చుని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. డా.టి 20 ప్రీమియర్ 2022 గ్రాండ్ ఫినాలే వేడుకలను మంగళవారం గీతం యూనివర్సిటీ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై క్రీడాకారులను ఫినాలే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు నిత్యం ఎంతో బిజీగా ఉంటారని వారికి ఇటువంటి క్రీడల ద్వారా మానసికంగా శారీరకంగా సౌలభ్యం కలిగి ఎందుకు ఈ తరహా క్రీడలు ఉపయోగపడతాయన్నారు గౌరవ అతిధిగా గీతం డీమ్ విశ్వవిద్యాలయం అధినేత ఎం శ్రీభరత్ పాల్గొని మాట్లాడుతూ నిరంతరం హాస్పటల్‌లో ఎమర్జెన్సీ సాధారణ రోగులను ఇతర పనులుపై నిత్యం వైద్యులు ఎంతో శ్రమిస్తారని గుర్తు చేశారు. వారికి కూడా క్రీడలు చాలా ఇష్టమని ఈ పోటీల ద్వారా నిరూపించారు అన్నారు. ప్రత్యేక అతిధిగా హాజరైనా ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ వేదిక ఆరు రోజుల పాటు వైద్యులు టి 20 ప్రీమియర్ క్రికెట్ లీగ్ ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యులు ఆరోగ్యంగా ఉండటం ద్వారా సామాన్య ప్రజలు సైతం వారి ఆరరోగ్యంపై మరింత శ్రద్ధ కనబరిచే అవకాశం కలుగుతుందన్నారు. డ్రీమ్జి స్పోర్ట్స్ అధినేత అనిల్ పెండ్యాల మాట్లాడుతూ రెండు రాష్ట్రాల నుంచి 8 జట్లు పాల్గొని ఐపీఎల్ తరహా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్‌లో సైతం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతూ మరింత ముందుకు సాగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ షిప్పింగ్ అధినేత జి సాంబశివరావు, ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి బుచ్చిరాజు, డాక్టర్ టిడి ఆర్ రెడ్డి పల్స్ ఫార్మాసూటికల్స్ బిజినెస్ హెడ్ బి హెచ్ ఎన్ చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డా. టి 20 ఛాంపియన్‌గా నలిచిన జట్టు కెప్టెన్ సభ్యులను ఘనంగా సత్కరించి భారీ ట్రోఫీని క్రీడాకారులకు మెడల్స్ మేమంటో, సర్టిఫికేట్స్ అతిధులు చేతుల మీదుగా అందజేశారు.

# వీడిన చిక్కుముడి

- అదనంగా రూ.2 వేలు అడిగి ఆపై బెదిరించడంతో చంపేశాడు
- హత్యకు గురైంది సిక్కోలు మహిళ ధనలక్ష్మి - శారీరక అవసరం తీర్చినందుకు అదనపు డబ్బులు డిమాండ్ చేసిన మృతురాలు - డబ్బులు లేకపోతే భార్య బట్టలు, టివి ఇవ్వాలని బెదిరింపు
- పరువు పోతుందని అప్పటికప్పడు హత్యా ప్రణాళిక - చున్నీతో గొంతు నులిమి హతమార్చి డ్రమ్ములో ప్యాక్ చేసిన హంతకుడు - ఏడాదిన్నర పైనే డ్రమ్ములోనే కుళిల, ఎముకల గూడుగా మారిన మృతదేహం - రంగంలోకి ప్రత్యేక పోలీస్ బృందం.. అన్నీ కోణాల్లో సమగ్ర దర్యాప్తు మృతురాలిని గుర్తించడంలో పిఎంపాలెం పోలీసుల కృషి అద్వితీయం - కేసును ఛేదించిన అధికారులు, సిబ్బందికి సీపీ శ్రీకాంత్ ప్రశంసలు




(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో సంచలనం రేపిన వికలాంగుల కాలనీ మహిళ హత్య చేసుకోలని చిక్కు ముడులన్నీ తొలగిపోయాయి. మృతి చెందిన మహిళ ఎవరన్నది గుర్తించడానికి పోలీసులు అన్నీ కోణాల్లో సమగ్ర దర్యాప్తు గావించి గంటల వ్యవధిలోనే కేసు మిస్టరీని ఛేదించారు. ఇంట్లో అద్దెకున్న దండు రిషిని హంతకుడిగా నిర్ధారించి హత్య కాబడిన మహిళ సిక్కోలుకు చెందిన బమి్మడి ధనలక్ష్మిగా తేల్చారు. దీంతో ఈ మర్డర్ మిస్టరీ వీడినట్లైంది.

**జరిగిందేంటంటే..!**

మందస గ్రామం. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దండు రుషివర్ధన్ అలియాస్ కొప్పిశెట్టి రిషివర్ధన్ అలియాస్ రిషి (28) బతుకుతెరువు విశాఖ వచ్చి ఎండాడ ప్రాంతంలో వున్న నండూరి రమేష్‌కు చెందిన ఎస్‌కెఎంఎల్ లారీ బాడీ బిల్డింగ్ వెల్డింగ్ షాపులో వెల్డర్‌గా పనికి కుదిరాడు. ఇద్దరి మధ్య సంబంధాలు బావుండడంతో మిగతా11లో

### నెత్తురోడిన తెలుగు తల్లి ఫ్లైఓవర్
## రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు
### ఇద్దరు యువకులు మృతి

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగర తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై మంగళవారం వేర్వేరు సమయాల్లో రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.

**డిఆర్ఎం ఆఫీస్ వద్ద..**

రాజమండ్రికి చెందిన చిందాడ సూర్యబాల సుబ్రమణ్యం (25) నగరంలో కంసెంట్రిక్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈమేరకు మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో టిఫిన్ చేయాడానికి స్నేహితుని డ్యూక్ బైక్ మీద సంపత్ వినాయక గుడి నుంచి రైల్వేస్టేషన్ రోడ్ ఫ్లైఓవర్ మీద ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో సరిగ్గా డిఆర్ఎం ఆఫీస్ వద్దకు చేరుకొనేసరికి డివైడర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మిగతా11లో



### రహదారి బ్యూటిఫికేషన్
### డిజైన్లను పరిశీలించిన కలెక్టర్ మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఎన్‌హెచ్-5 లా కాలేజీ జంక్షన్ నుంచి సుమారు 3.1 కిలో మీటర్ల రోడ్డు పొడవునా ఇరువైపులా సుందరీకరణ పనులు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వీఎంఆర్‌డిఎ అధికారులతో కలిసి లా కాలేజీ జంక్షన్ నుంచి పనోరమ లే అవుట్స్ వరూ (రుషికొండ ఐటి జంక్షన్) రోడ్డు ఇరువైపుల పరిశీలించారు. అదే విధంగా బ్యూటిఫికేషన్ డిజైన్‌లను పరిశీలన చేసి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం సుందరీకరణ నమూనాలకు సంబంధించి నివేదికను తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వుడా, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్



ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చివరి శ్వాస వరకూ వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ మిగతా11లో



## మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్



ప్రభాతవార్త, విశాఖపట్నం

మాజీ సైనికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సైనిక సంక్షేమ భోర్డు సమావేశాన్ని అధికారులు, బోర్డు సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ మాజీ సైనికులకు, మరణించిన సైనిక కుటుంబ సంక్షేమానికి ప్రభుత్వం పలు రాయితీలు, ఆర్థిక సంహకారం పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సేవల్లో మాజీ సైనికులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఇళ్ళ స్థలాలు, జీవనోపాధి కోసం ప్రభుత్వం కేటాయించే భూ పంపిణీ త్వరితగతిన జరిగేలా కృషి చేస్తామన్నారు. జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రూపొందించిన ఎజెండా అంశాలపై చర్చించారు. సైనిక వితంతువులు, కుటుంబ ఆధారితులకు, వికలాంగ సైనికలకు ఇంటి స్తలాల మంజూరుకి సంబంధించి త్వరలోనే కేటాయిస్తామని అన్నారు. మహారాణిపేటలోని సైనిక భవన్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని రోడ్డు, భవనాలు, డిఈకి సూచించారు. మాజీ సైనికులకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీ వివరాలు గుర్తించాలని అన్నారు. నగదు బహుమతి పొందిన సూనికులకు సంబంధించి నిధులు మంజూరుకు ఉన్న అధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జీవీఎంసీ దుకాణాల మంజూరులో 2శాతం రిజర్వేషన్ మాజీ సైనికులకు కల్పించేందుకు కృషి చేయాలని జీవీఎంసీ అధికారికి సూచించారు. అదే విధంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో విధుల్లో ఉన్న సైనిక కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటుకు పోలీసు శాఖకు సిఫార్సు మిగతా11లో

## ప్రభుత్వ ఆసుపత్రిని, పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ





యలమంచిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, కొత్తపేట పాఠశాలలను తనిఖీ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎంతమేరకు సేవలు చేస్తున్నారనేది స్వయంగా రోగులని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఆసుపత్రుల్లోని ప్రతీ వార్డును పరిశీలించి రోగులకు కేర్ షీట్లు సంబంధించిన ప్రశ్నలను డాక్టర్లను అడిగారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులకు కొన్ని సలహాలు సూచనలు చేశారు. అనంతరం కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి సందర్శించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులకు కొన్ని సలహాలు సూచనలు చేశారు. అనంతరం కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ను ఎప్పట్లోగా పనులు పూర్తవుతాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న భవన సముదాయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కలెక్టర్‌కు భవన నిర్మాణాన్ని జవనరికి పనిని మిగతా11లో

## బలపడిన అల్పపీడనం

**బుధవారం సాయంత్రానికి తుఫాన్‌గా రూపాంతరం ఎల్లుండికి ఉత్తర తమిళనాడు-దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరువ-మూడు రోజుల పాటు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆగ్నేయ బంగాళాఖాతం-దక్షిణ అండమాన్ ఆనుకుని ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుం డంగా మారుతోందని, ఇది మరింత బలపడి గురువారం ఉదయానికి నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు-దక్షిణ కోస్తాంధ్ర తీరాల మధ్య తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో గురువారం నుంచి మూడు రోజుల పాటు దక్షిణ కోస్తాలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## గిరిజన రైతులకు పెద్ద ఎత్తున రుణాలు అందించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





పాడేరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

గిరిజన రైతులకు పెద్ద ఎత్తున రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ బ్యాంకుల అధికారులు, వ్యవసాయం, పరిశ్రమలు, డిఆర్‌డిఎ అధికారులతో జిల్లా సంరపదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించి జిల్లా వార్షిక రుణ ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌కు రూ.374 కోట్ల రుణాలు అందించారని, మరో రూ.500 కోట్ల వ్యవసాయ రుణాలు అందించాలని చెప్పారు. 3523 స్వయం సహాయక సంఘాలకు రూ.79 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఎస్‌హెచ్‌జిలకు రుణాలు అందించి ఆర్థిక తోడ్పాటు అందించాలని చెప్పారు. సూక్ష్మ పరిశ్రమలు మిగతా11లో

# నేడు శూలాల మహోత్సవం

అరకులోయ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

శ్రీ విజయవాడ కనకదుర్గమ్మ చండీయాగం సందర్భంగా బుధవారం అరకువేలి వాలీబాల్ గ్రౌండ్‌లో సాయంత్రం 5గం.కు భవానీ పీఠం ఆధ్వర్యంలో భవానీలచే అమ్మవారి అగ్నిగుండం, శులాల మహోత్సవం అరకువేలి చందు గురుభవానీ, ఎస్.కోట మట్టా వీరభద్రరావు గురు భవానీ ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు.

# మహిళలపై హింస వద్దు.. సురక్షిత సమాజమే ముద్దు :ఐసీడీస్ పీడి సూర్యలక్ష్మి

హుకుంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మహిళలపై దాడులు, లైంగిక వేధింపులను సహించ కూడదని, ఆ విషయంలో మహిళలు విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే వాటిని నిర్మూలిం చవచ్చని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసీడీ ఎస్ కార్యాలయంలో సీడీపీవో బాలచంద్రమణి దేవి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక పాఠశాలల విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. లైంగిక దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఎక్కడైన సరే మహిళలకు వేధింపులు, అత్యాచారాలు జరిగితే 1098, 111, 100, 181 నంబర్లకు ఫోన్ చేయలన్నారు. ప్రతీ మహిళ తమ సెల్‌ఫోన్లలో దగ్గర దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆమె కోరారు. సీడీపీవో బాలచంద్రమణి దేవి, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎస్సై సతీష్, స్థానిక సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, వెలుగు ఏపిఎం చిన్నారావు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌ఏ-2 పరీక్ష పేపర్లను పరిశీలించిన ఉప విద్యాశాఖ అధికారి



యలమంచిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

యలమంచిలి స్టేషన్‌రోడ్‌లో గల ప్రభుత్వ పాఠశాలలోని ఎఫ్‌ఏ-2 పరీక్ష పేపర్లను మంగళ వారం ఉప విద్యాశాఖ అధికారి జి.లక్ష్మణరావు పరిశీలించారు. మూడు రోజులపాటు జరిగిన ఎఫ్ఏ-2 పరీక్ష పేపర్లను మంగళవారం నుండి మూడు రోజులు పాటు మూల్యాంకను జరిపి పరీక్ష పేపర్లను విద్యార్థులకు ఇవ్వాలని మంచి మార్కులు పొందిన విద్యార్థులను విద్యాశాఖ అధికారి అభినందిం చారు. తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇంగ్లీషులో విద్యార్థులకు మాట్లాడిన విద్యార్థులకు అభినందనలు, బహుమతులను అందజేశారు. ప్రధాన ఉపాధ్యాయుడు సాయిబాబా, ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్‌కు బీమా సంస్థ ఉద్యోగుల ఘన నివాళి

యలమంచిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



యలమంచిలి స్థానిక ఎల్ఐసి బీమా సంస్థలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ విరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత రచయిత ఆర్థిక శాస్త్రవేత్త సంఘసంస్కర్త రాజకీయాలకతీతంగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. యూనియన్ సభ్యులు పి శ్రీనివాసరావు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు గుర్తించి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారని తెలిపారు. ఏబీఎన్ రామారావు బి.అరుణ సిద్దార్థి బి.రవి కిషోర్ సిబ్బంది బ్రాంచ్ ఆఫీసర్లు ఏజెంట్లు బ్రాంచ్ కన్వీనర్ సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.



# 18 కేజీల గంజాయి పట్టివేత

గూడెంకొత్తవీధి డిసెంబర్ 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పూజారిపాకలు సంస్థ కాలనీ వద్ద పోలీసులకు అందినటువంటి ముందస్తు సమాచారం మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీఎస్పీ బృందం వాహనాలు తనిఖీ చేపట్టగా చిత్రకొండ ప్రాంతం నుంచి మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో సీలేరు నుండి జీకేవీధి వైపు ఒక ఎరుపు రంగు హోండా ఐ20 వాహనం తనిఖీ చేయుటకు పోలీసులు ఆపగా గంజాయి రవాణాకు పాల్పడిన 5గురు వ్యక్తులు పారిపోవుటకు ప్రయత్నించారు. చాకచక్యంగా వ్యవహరించి పోలీస్ సిబ్బంది వారిని పట్టుకొని తనిఖీ చేయగా బ్యాగులో 18 కేజీల గంజాయి పట్టుబడింది. ఒరిస్సా రాష్ట్రం చిత్రకొండ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి మహారాష్ట్ర పూణే ప్రాంతానికి వచ్చి వీరి దగ్గర పనిచేసే సమయంలో ఈ వ్యక్తి పరిచయమయ్యాడని చిత్రకొండ ప్రాంతానికి వస్తే గంజాయి ఇస్తానని చెప్పడంతో వారు చిత్రకొండ ప్రాంతానికి గంజాయి కొనడానికి వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. పోలీసులకు పట్టుబడిన వారిలో మహారాష్ట్ర పూణే ప్రాంతానికి చెందిన రోహిత్ పోపాట్ పవార్, ఆదిత్య బాలు జాదవ్, చేతన్ యశ్వంత్ పవార్, శోపన్ దత్తోబా బంధాల్కర్, అభిషేక్ లాల్ మద్నేగా గుర్తించడమైనది. వీరికి గంజాయి సరఫరా చేసిన ఒడిస్సా రాష్ట్రం చిత్రకొండ ప్రాంతానికి చెందిన వ్యక్తి పరారీలో ఉన్నారు. వీరి నుండి 18 కేజీల గంజాయి, ఎరుపు రంగు హోండా ఐ20 కారు నాలుగు సెల్ ఫోన్లు, రూ.2830 నగదు తదుపరి దర్యాప్తు నిమిత్తం సీజు చేయడమైనది. పట్టుబడిన ఈ ఐదుగురు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడమైనది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి, హెడ్ కానిస్టేబుల్స్, ఏపీ ఎస్పీ బృందం పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో బీసీలకు కుచ్చుటోపీ

## ఇదేమి కర్మఈ రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



భీమిలిలో ర్యాలీగా ప్రారంభమై తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేసి తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించి భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబుతో పాటు మూడో డివిజన్ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డిఏఎన్ రాజు రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలా వతి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు జీవీఎంసి 1,4,8 డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు పాసి నరసింహరావు చెట్టుపల్లి గోపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్ జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు మరుపల్లి రాజేంద్రప్రసాద్ నియోజక వర్గ లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజా మూడో డివిజన్ ఉపాధ్యక్షులు పెం టపల్లి యోగేశ్వరరావు మారోజు సంజీవ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కాసరపు ఎల్లాజీ మూడో డివిజన్ యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు 8వ డివిజన్ జనరల్ సెక్రెటరీ బోడపూడి దొరబాబు చిలక నర్సింగరావు పోతురాజు ఆరవ డివిజన్ జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు కంటుబొక్త ఎర్రి నాయుడు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటభుక్త సుమంత్ నాయుడు చురకల రమణ తదితర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మధుర సబ్బివానిపేటలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ పర్యటన



భీమునిపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు తగరపువలస దరి సంగివలస మధుర సబ్బివానిపేటలో మంగళవారం స్థానిక జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ బి.మహాలక్ష్మి నాయుడు, ఎస్.సూరిబాబు, మలేరియా డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్, తడి పొడి చెత్తపై అపార్ట్మెంట్, నివాసతులకు అవగాహన కల్పించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ పొడి,తడి చెత్త వేరువేరుగా ఇవ్వాలని, అలాగే చెత్త పన్ను కట్టాలని తెలిపారు. చెత్త పన్ను కట్టడం వలన మీకు బాధ్యత పెరుగుతుందన్నారు. సచివాలయం సిబ్బంది సంతోష్, రమణమూర్తి, వాలంటరీ రమ్య, మలేరియా డిపార్ట్మెంట్, స్థానిక నివాసిత కుటుంబీకులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థిక అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

పాడేరు, డిసెంబర్6, ప్రభాతవార్త



పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన పేదల్లో అభివృద్ధి కనిపిస్తుందని ఆమె చెప్పారు. పాడేరు మండలం పాత పాడేరు, గొందూరు గ్రామాలలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపలను సందర్శించారు. ఎంపిపి సొనారి రత్నకుమారి, వైస్ ఎంపిపి కుంతూరు కనకాలమ్మ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి , స్థానిక ఎంపిటిసి సల్లా చిట్టెమ్మ, మండలాధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచులు వంతాల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, సోమలి లక్ష్మణరావు, పార్వతమ్మ, వంతాల బొంజుబాబు, ఎంపిటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, దూసూరు సన్యాసిరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, సొనారి రమణ మూర్తి, రామ సత్యవతి, కోడా సుశీల, గబ్బాడ రాజారావు, కే.నాగేంద్ర, కే.కొండాజీ, జి.మాడుగుల యూత్ ప్రెసిడెంట్ కళ్యాణ్, ఎంపీడీవో, అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని మృతదేహం



ఎస్.రాయవరం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని నర్సీపట్నం రోడ్డు రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం ఉదయం నర్సీపట్నం రోడ్డు స్టేషన్‌లో ఒకటవ నెంబరు ప్లాట్ ఫారం బెంచ్‌పై ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు, ప్రయాణీకులు గుర్తించి స్టేషన్ మాస్టర్ కు సమాచారమందించారు. మృతుడి ఎడమ చేతిపై పండు అని తెలుగులో పచ్చబొట్టు ఉందని ఎరుపు రంగు గడుల చొక్కా, సిమెంట్ కలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడని ప్రక్కనే అతని బ్యాగు ఉన్నాయని గడచిన నాలుగు రోజులుగా స్టేషన్ పరిసరాలలోనే మృతుడు సంచరించినట్లు స్థాని కులు తెలిపారు. స్టేషన్ మాస్టర్ తుని రైల్వే పోలీసులకు సమాచారమందించారు. ఇతని ఆచూకి తెలిసిన వారు తుని రైల్వే పోలీసులను సంప్రదించాలని స్టేషన్ మాస్టర్ తెలిపారు.

# దొడ్డికొండ రహదారి పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారి

గూడెంకొత్తవీధి డిసెంబర్ 6 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో దామనపల్లి పంచాయితీ పరిధిలో దొడ్డికొండ-2 గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికై పాత్రికేయుడు ఎం. చంటిబాబు స్పందన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణతో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసిన అభ్యర్థన మేరకు పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జ్యోతి బాబు, స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, రోడ్డు కాంట్రాక్టర్లతో కలిసి దొడ్డికొండ రోడ్డును పరిశీలించారు. వారం రోజుల్లో పనులను ప్రారంభిస్తామని రోడ్డు కాంట్రాక్టర్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్ ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్

మాధవధార, డిసెంబర్ 6 ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఊర్వశి జంక్షన్ నుండి 104 ఏరియా వరకు ఉన్న బిఆర్‌టిఎస్ రోడ్డుకు రెండువైపులా ఉన్న సర్వీస్ రోడ్లులో ఫుట్ పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న షాపులు, బడ్డిలను తొలగించి ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయించారు. ఊర్వశి జంక్షన్ నుంచి 104 ఏరియా వరకు వున్న సచివాలయ ప్లానింగ్ సిబ్బంది, జోన్-5 జీవీఎంసీ స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది, కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మల్ల అప్పారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ జె.పాపారావు, ఎస్ఐ ఆదినారాయణ, హెచ్‌సి సోమరాజు, సిబ్బంది పాల్గొని ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అడ్డంగా ఉన్నటు వంటి ఆక్రమణలను తొలగించడం జరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న 23 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

పాడేరు, డిసెంబర్6,ప్రభాతవార్త



నవభారత నిర్మాత రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఐటిడిఏ సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్రపటానికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి సామాజిక వర్గానికి రాజ్యాంగ ఫలాలు అందేలా అతిపెద్ద రాజ్యాంగాన్ని రచిం చారని చెప్పారు. సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, పరిపాలనాధికారి హేమలత, ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి



పాడేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టాబాయి, ఏబీవీపీ నాయకులు ఎం.ఎం.ఎల్. పాత్రుడు, అంగనైని ఆనంద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబాయి, ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఎం.ఎం.ఎల్. పాత్రుడు మాట్లాడారు. ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు గౌరీశంకర్, అధ్యాపకులు కొత్తం నాయుడు, ధర్మారావు, జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి అల్లంగి మహేష్ బాబు, ఏబీవీపీ నాయకులు పూజారి ఉపేంద్ర, లక్ష్మణ్, నారాయణ, బాబూజీ, వంశీ, మహేష్, సూర్యారావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పాఠశాలల్లో విద్యార్థులకు రక్త పరీక్షలు

పీఎం పాలెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాలో ఫైలేరియా వ్యాధి సంక్రమణ అంచనా సర్వే నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె. విజయలక్ష్మి తెలిపారు. జిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1,2 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఫైలేరియా రక్త పరీక్షలు చేశామని, ఈ పరీక్షలు 13 ఫిబ్రవరి వరకు జరుగుతాయని ఆమె తెలిపారు.

# మాతృమరణాలపై సమీక్ష సమావేశం

పీఎం పాలెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



డా.కె. విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం అధ్యక్షతన మాతృమరణాలపై సమీక్ష సమావేశం కింగ్ జార్జ్ హాస్పిటల్, గైనిక్ సెమినార్ హాల్లో నిర్వహించారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఒక మాతృ మరణం జరిగిందని సంబంధిత వైద్యురాలు, ఎఎన్ఎంలను సమీక్ష నిర్వహించి భవిష్యత్తు ఇటువంటివి జరగరాదని అన్నారు. డా.రమేష్ కిషోర్, డా.ఎస్.జీవనరాణి, డి.వెంకటేశ్వరి, డా.వైఎల్.ఎన్.రావు, డా.చక్రవర్తి, డా.పండరీ బాబు, డా.సుధార్, డా.విద్యారమ, డా.ఉషాప్రసాద్, డా.సిబి.నాయుడు, బి.జ్యోతి పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి



మాడుగుల డిసెంబర్ 6 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం మాడుగుల ఎంపీ.డీ.ఓ కార్యాలయం వద్ద పంచాయితీ కార్మికులు నిరసన తెలియజేసి ఎంపీ.డీ.ఓ మీనా కుమారికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇ.నరసింహమూర్తి మాట్లాడుతూ వి.మాడుగుల మండలంలో గ్రామ సచివాలయాల్లో పంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు వెంటనే వేయాలని అన్నారు. పంచాయితీ కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కే.అచ్చిబాబు సెక్రెటరీ ఏ.ఈశ్వరరావు అప్పారావు, కామరాజు, నరసింగరావు కార్మికులు పాల్గొన్నారు.

# మాడుగులలో చోరీ కేజిన్నర వెండి వస్తువుల అపహరణ

మాడుగుల డిసెంబర్ 6 ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో గల మసీదు వీధిలో చోరీ జరిగింది. మసీదు విధికి చెందిన వ్యాపారి శ్రీనాథ్ రమేష్ సోమవారం రాత్రి 7:30 గంటల సమయంలో తన భార్య పిల్లలతో కలిసి అనకాపల్లి వెళ్లారు. గుర్తు లేని వ్యక్తులు ఇంటి వెనుక నుంచి లోపల ప్రవేశించి గేట్లుకు వేసిన కప్పలు తొలగించి ఇంట్లోకి ప్రవేశించి గదిలో గల బీరువాను తెరచి కేజీన్నర వెండి వస్తువులు అపహరణ చేశారు. ఇంటి యజమాని ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై పి దామోదర్ నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు. ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు పలువురు గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై దామోదర్ నాయుడు తెలిపారు.

# రెడ్డిపల్లి గ్రామపంచాయితీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

పద్మనాభం డిసెంబర్ 6 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయితీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సచివాలయం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి అర్పించారు. పద్మనాభం మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ మాట్లాడుతూ సమ సమాజం స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారాన్నరు. జడ్పిటిసి సుంకర గిరిబాబు మాట్లాడుతూ దేశ కీర్తిని నలుమూలల చాటి చెప్పిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. న్యాయవాది ఈర్ల ఈశ్వరరావు మాట్లాడుతూ ఆ మహనీయుని సేవలను దేశ ప్రజలందరూ గుర్తించుకోవాలన్నారు. పద్మనాభం మండలం ఎంపీడీవో రాధ ఈఓఆర్ డి.ఉషా రాణి కృష్ణాపురం వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు మోకర అప్పలనాయుడు రేవిడి సర్పంచ్ కోన రమణ పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ ఏ.అప్పారావు బి.తాళ్లవలస సర్పంచ్ చందక శ్రీను పొట్నూర్ ఎంపిటీసీ రేవిడి వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు మరగడ అప్పారావు రెడ్డిపల్లి గ్రామ పంచాయితీ ప్రజలు సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మాడుగుల డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగ వ్యవస్థాపక నిర్మాణ కర్త డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మంగళవారం మాడుగులలో నిర్వహించుకున్నారు. మాడుగుల పంచాయితీ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు అంబేద్కర్ సేవలను కొనియాడారు. వార్డు సభ్యులు సిబ్బంది వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# బీసీ గర్జనకు 2 వేల మంది

మాడుగుల, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఈనెల 7న విజయవాడలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ గర్జనకు చోడవరం నియోజకవర్గం నుంచి సుమారు 2000 మంది ప్రతినిధులు మంగళవారం బయలుదేరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్పు స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ జెండా ఊపి బీసీ గర్జన బస్సులను ప్రారంభించారు. ఒక్కొక్క మండలం నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు బయలుదేరినట్టు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం మాత్రమే బీసీలకు పెద్దపీట వేసిందని నేపథ్యంలో నిర్వహిస్తున్న బీసీ గర్జన పూర్తిస్థాయిలో విజయవంతం కాగలదనీ ఆయన చెప్పారు.

# బీసీ గర్జన ఏర్పాటును పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి బూడి



మాడుగుల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఈనెల 7న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన జయహో బీసీ గర్జన మహాసభ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం రాజ్యసభ సభ్యుడుతో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఏర్పాట్లలో రాజీపడరాదని వచ్చిన వారికి అసౌకర్యం కలగకూడదని సూచించారు.

# అనాథ ఆశ్రమానికి దుప్పట్లు, రగ్గులు పంపిణీ

చింతపల్లి డిసెంబరు 6 ప్రభాతవార్త



జాతీయ వినియోగదారుల హక్కుల సంస్థ 2022వ సంవత్సరం ఒక నెల సుదీర్ఘ వేడుకల్లో భాగంగా మండల కేంద్రలో ఉన్న నల్లబెల్లి బాబురావు చారిటిబుల్ ట్రస్టు అనాథాశ్రమంలో మంగళవారం పిల్లలకు, వృద్ధులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. జాతీయ కార్యదర్శి వికాస్ పాండే, రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ దూనబోయిన రమణ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దురియా పుష్పలత హాజరయ్యారు. వినియోగదారుల సభ్యులు మోదగిరి, రాజేష్, శేఖర్ లోవరాజు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కు ఘన నివాళి

చింతపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలని ప్రిన్సిపల్ రాజారావు అన్నారు. మంగళవారం చింతపల్లి ఐటిఐలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటిఐ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి చదవాలని కుల నిర్మూలనకు అంబేద్కర్ చేసిన కృషి తెలుసుకోవాలని తెలిపారు. శిక్షణాధికారి కృష్ణవేణి, సత్యనారాయణ, సిబ్బంది హరే రాము, మంత్ర మూర్తి రాం ప్రసాద్ ఆనంద్ లక్ష్మీనారాయణ పార్వతి లక్ష్మీ రంగారావు సింహాచలం లింగరాజు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

అడ్డతీగల, డిసెంబరు6, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలో జై భీమ్ సంఘం అధ్యక్షులు చీకట్ల శామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్ సంఘం అధ్య క్షుడు చీకట్ల శామ్యూల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఏపిసిసి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన పటిష్ట రాజ్యాంగం వలన మన దేశం సుస్థిరంగా ఉందన్నారు. జై భీమ్ సంఘం అధ్యక్షులు చీకట్ల శామ్యూల్, శ్రీను, ఐవి రమణ, రాజేంద్ర పాల్గొని నివాళులర్పించారు.

# అనూప్ కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



అడ్డతీగల, డిసెంబరు6, ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలో గల అనూప్ కళా శాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల తహశీల్దార్ సి.హెచ్.శ్రీనివాస రావు మాట్లాడుతూ 18సం.లు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అనూప్ కళాశాల విద్యాసంస్థల కరస్పాండెంట్ చీకట్ల ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది గొప్ప ఆయుధమన్నారు. మండల తహశీల్దార్ సిహెచ్.శ్రీనివాసరావు, అనూప్ కళాశాల విద్యాసంస్థల కరస్పాండెంట్ చీకట్ల ఆశీర్వాదం, విఆర్వో బాలరాజు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తెగిపడిన కాలు

అడ్డతీగల, డిసెంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామ శివారు ప్రాంతంలో బేస్ క్యాంప్ దగ్గరలో మంగళవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో అడ్డతీగల నుండి గంగవరం మండలం ఏటిపల్లి గ్రామం వైపు ద్విచ్రవాహనంపై వెళుతున్న బుర్ర ముసలయ్య(25), మామిడి చంద్రశేఖర్ రెడ్డి(22) ఇరువురు వెళుతుండగా గుర్తుతెలియని భారీ వాహనం ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న బుర్ర ముసలయ్య అను వ్యక్తికి ఒక కాలు తెగి రోడ్డుపై పడింది. బాధితుడు ఆర్తనాదాలు చేస్తుండగా రోడ్డున వెళ్లేవారు ఆగి 108కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అడ్డతీగల ఎస్సై అప్పలరాజు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. బాధితుడిని 108వాహనంలో అడ్డతీగల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం కాకినాడ రిఫర్ చేసి తరలించారు.

# ఛలో బీసీ గర్జనకు బయలుదేరిన నాయకులు

పద్మనాభం డిసెంబర్ 6 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం నుండి వివిధ గ్రామాలలో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు రెండు బస్సులలో రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు బీసీ గర్జనకు బయలుదేరారు. పద్మనాభం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ మాట్లాడుతూ బీసీలకు అండగా ఉండే ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వం అని చట్టసభలలో నామినేటెడ్ పోస్టులలో బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యత గత ప్రభుత్వంలో ఎన్నడు జరగలేదని ఆ ఘనత ప్రియతమ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని మరల బీసీ లందరూ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని తద్వారా సాధించవలసిన హక్కులను అన్ని సాధించుకోగలమని ఈ ప్రభుత్వం బీసీ ప్రభుత్వమని తెలిపారు. ఈ బీసీ గర్జన కోసం పద్మనాభం మండలం నుండి తండోపతండాలుగా బీసీ లందరూ గర్జనకు బయలుదేరారు.

# ప్రయాణీకుల కోసం కాంటాక్ట్స్ బోర్డింగు ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఫేసియల్ రికగ్నిషన్ టెక్నాలజీ, బయోమెట్రిక్ టెక్నాలజీ ద్వారా ప్రయాణీకుల కాంటాక్ట్స్ బోర్డింగ్సు ఎన్‌ఈసీ ప్రారంభించింది. దీనిద్వారా దేశంలోని డిజిటల్ ఫ్రేమ్‌ర్కును మరో స్థాయికి తీసుకువెళ్లడంలో ఎన్‌ఈసీ ఇండియా కృషి చేసింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వారణాసి విమానాశ్రయంలో డిజియాత్ర కార్యక్రమాన్ని వరువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఫేసియల్ రికగ్నిషన్ ప్లాట్ఫారమ్ అందించే ఆఫ్- ఇన్ సర్వీస్ ప్రయాణీకులు ఫిజికల్ డాక్యుమెంట్లైన పాస్పోర్టు, బోర్డింగ్ పాస్లను సమర్పించాల్సిన సంఖ్యను గణనీయంగా తగ్గిస్తుందని ఇది ప్రస్తుతం బెంగళూరు, వారణాసి న్యూఢిల్లీ విమానాశ్రయాలలో అమలులో ఉందని రెండో దశలో భాగంగా, హైదరాబాద్, కోల్కతా, పూణే, విజయవాడ విమానాశ్రయాలలో ప్రారంభం అవుతుందని ప్రతినిధి తెలిపారు.

# గంజాయి పట్టివేత

నక్కపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మండలంలోని వేంపాడు టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ జి.శిరీషా ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయం పట్టుకున్న సంఘటన, అనకాపల్లి నుంచి తుని వైపు వెళుతున్న ఐసర్‌వ్యాన్‌లో గంజాయి అహ్మదాబాద్ వసంత్ విహార్ ప్రాంతానికి చెందిన డ్రైవర్ ధర్మపురిసింగ్ ఈ 12 మూటలుగా గంజాయిని పట్టుకెళ్లేందుకు సిద్ధమయ్యాడు. అనుమానం రాకుండా ఉండేటట్లు బదిలీపై వెళుతున్న ఒక వ్యక్తికి సంబంధించిన సామాన్ల ట్రాన్స్‌పోర్ట్ వాహనంలో చాటున తరలించేందుకు సిద్ధమై పోలీసులకు చిక్కాడు. ఈ గంజాయి విలువ 3లక్షలు ఉంటుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## వైస్ ఎంపిపి హత్య

**గార, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

గార వైస్ ఎంపిపి, శ్రీకూర్మం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బరాటం రామశేషు మంగళవారం ఉదయం ఆరు గంటలకు హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రామశేషు దువ్వుపేట దగ్గర ఉన్న తన గ్యాస్ గొడౌన్ దగ్గరకు వెళ్లారు. అయితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆయనను అతి దారుణంగా హత్య చేశారు. తన మెడపై కత్తితో నరికగా ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. పంచాయతీలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్న ఈయన వైసిపి పార్టీలో ఉన్నారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గతంలో కూడా ఈయనపై హత్యాయత్నం జరిగింది. ఈయన మంచి ఉదారత స్వభావం కలిగిన వ్యక్తి. ప్రజల దగ్గర మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన వ్యక్తి. ఈయన హత్యతో శ్రీకూర్మంలో విషాదఛాయలు అలముకున్నాయి.జ ఈయన తండ్రి బరాటం నాగేశ్వరరావు సర్పంచ్ గాను, ఎఎంసి చైర్మన్‌గా పదవులు నిర్వహించారు. ఈ హత్య పట్ల శ్రీకూర్మంలోని చుట్టుప్రక్కల భయభ్రాంతులవుతున్నారు. వివిధ పార్టీ నాయకులు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార పోలీసులు తెలిపారు.

## 'బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది'

**ఆమదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతుల (బిసి)కు గత మూడున్నర సంవత్సరాల నుంచి తీవ్ర అన్యాయం జరుగుతుందని పలువురు బిసి కులస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చేతివృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బిసిల అభివృద్ధి, పురోభివృద్ధి మృత్యమైపోయిందని, బిసిలు హక్కుగా పొందాల్సిన సబ్‌ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు, దగాకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అనేకానేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కార్పోరేషన్, సబ్‌ప్లాన్ నిధుల్ని మళ్లించి బీసీలకు అన్యాయం చేశారని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.

## బయోమెట్రిక్ తప్పనిసరిగా వేసుకోవాలి



**ఆమదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

స్వయంశక్తి సంఘాల్లో సభ్యులంతా వైఎస్సార్ ఆసరా మూడవ విడత లబ్ధి పొందే నిమిత్తం తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయించుకోవాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పిలుపునిచ్చారు. మండలంలో అన్ని గ్రామ సంఘాల్లో ఉన్న విఓఎలు వద్ద బయోమెట్రిక్ స్కానర్‌లో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా పని చేయనట్లయితే సంబంధిత వాలంటీర్ వద్ద బయోమెట్రిక్ పరికరాన్ని వాడుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా అమలు పరుస్తున్న పథకాల నుంచి లబ్ధి పొందడానికి మరియు గ్రామసంఘాల ద్వారా అప్పులు పొందడానికి శ్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేయడానికి తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానాన్ని అవలంభిస్తున్నట్లు వివరించారు. మండల సమాఖ్యలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షత జరిగిన పాలక వర్గ సమావేశంలో పాల్గొని సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. వైఎస్సార్ చేయూతలో లబ్ధి పొందిన మహిళలు వారికుటుంబ ఆదాయాన్ని మెరుగుపర్చుకోవడానికి వారికి ఆసక్తి ఉన్న ఏ రంగంలో అయినా వ్యాపారం చేసుకోవడానికి, అవసరమైన పెట్టుబడికి సంబంధించి రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, సుభద్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు

## మందస మండలంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రషానికి'

**మందస, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మందస మండలం లోహరిబంద గ్రామ పంచాయతీలోని లోహరిబంద, గొల్లలపాలెం, కొత్తూరు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొని ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఈ సైకో ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను తెలుసుకుంటూ ఇంటింటికి తిరిగి ఈ తుగ్లక్ పాలన నుంచి విముక్తి పొందాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరిస్తూ ప్రజలు పడుతున్న బాధలు పోవాలంటే సైకో ప్రభుత్వం పోవాలి, సైకిల్ ప్రభుత్వం రావాలి అని వివరించి ప్రజలు గోడు తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆమెతో పాటు మండల అధ్యక్షులు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రెయ్య, బద్రి కోదండరావు, అందాల రామారావు, అందాల జోగారావు, మోహనరావు, జోగారావు, ధర్మాన తవిటయ్య, మహిళలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు

**సోంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**




సోంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి స్థానిక మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు సోంపేట మేజర్‌పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, ఈఓ హరికృష్ణ, పొదుగు కామేష్, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, మద్దు రాజారావు, తడక జోగారావు, వార్డు మెంబర్లు కోళ్ల తిరుపతి, భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు

**నరసన్నపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా నరసన్నపేట ఎస్సై వై.సింహాచలం స్థానిక మెయిన్‌రోడ్డుపై పలుచోట్ల అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్యంగా యువతను దృష్టిలో పెట్టుకుని కళాశాల విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి తగు నియమాలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు చిన్న నిర్లక్ష్యం కూడా వారి జీవితంపై చాలా చెడు ప్రభావం చూపిస్తుందని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం ప్రదర్శించరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేనివాళ్లు, మద్యం తాగినవారు బండి నడపకూడదని అలాగే బండి నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని సూచించారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్



**సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఆయన ఆశయాలు కొనసాగించాలని పలువురు వక్తలు కొనియాడారు. దాదా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు సంతబొమ్మాళిలో మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం సచివాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి మండల కన్వీనర్ కోత సతీష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్సై మధుసూధనరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే బోరుభద్రలో ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు అంబేద్కర్ అమర్‌రహే అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎన్ని మన్మధరావు, సొసైటీ డైరెక్టర్ మార్పు నాగభూషణరావు, ఎంపిటిసి సూరాడ రాజారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీరంగం వీరాస్వామి, మోడీ భాస్కరరావు, రెయ్యి ప్రసాదరావు, ఎంపిటిసి ప్రతినిధి దూబ వేణు, కళింగపట్నం నాగరాజు, అప్పారావు, సచివాలయ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి అప్పలరాజు

**పలాస, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని, భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా సంఘ సంస్కర్తగా, న్యాయ శాస్త్రవేత్తగా కీర్తిగాంచిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల మరియు వెనుకబడిన, పీడిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిస్తే దాన్ని అమలు చేసే ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మంచి పేరు సాధించారని మంత్రి సీదిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, వైస్‌చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, స్థానిక కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన దళిత సంఘ నాయకులు



**సారవకోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, స్థానిక సర్పంచ్ కె.శంకర్‌బాబు, మాజీ సర్పంచ్ ఎస్.రామారావు, కె.కృష్ణమూర్తి, ఎన్.జగజ్జీవన్, కె.దాలయ , వి.యోగి, జి.సింహాచలం, ఎం.అప్పన్న, జి.యర్రయ్య పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**రణస్థలం, డిసెంబరు 06ప్రభాతవార్త**



ప్రతిఒక్కరూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని అంబేద్కర్ ఇండియా మిషన్ డివిజన్ ఇన్‌చార్జ్ దువ్వాన అప్పలసూరి మాస్టార్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంజెఆర్‌పురంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మసిగడాం సర్పంచ్ ప్రతినిధి సింక అప్పారావు, ఎఐఎమ్ లావేరు మండల కన్వీనర్ దండాసి జాన్, ఎఐఎమ్ ఎచ్చెర్ల కన్వీనర్ నేతల కృష్ణ, సంఘ నాయకులు యాగాటి రామప్పడు, సింక సత్యప్రసాద్, యామల అప్పారావు, అప్పన్న, ఆదినారాయణ, సింక రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామశేషు హత్య బాధాకరం



**రణస్థలం, డిసెంబరు 06 ప్రభాతవార్త**

శ్రీకూర్మం మాజీ సర్పంచ్, గార మండల పరిషత్ ఉపాధ్యక్షులు బరాటం రామశేషు దారుణ హత్యకు గురి కావడం ఎంతో బాధాకరమనిరణస్థలం, లావేరు మండలాల కళింగ కోమట్ల సంఘం అధ్యక్షులు నారాయణశెట్టి శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీకూర్మం సర్పంచ్‌గా, గార మండల పరిషత్ ఉపాధ్యాక్షులుగా రామశేషు ఎనలేని సేవలు అందించడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రామశేషు దారుణ హత్యకు గురైన సంఘటన శ్రీకాకుళంప్రజానీకానికి తీరని లోటు అని ఆయన పెర్కోన్నారు. ఇలాంటి దారుణాన్ని ఖండిస్తూ దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన రామశేషు కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగ కోమట్లసంఘం నాయకులు గుడ్ల వెంకటరమణ, వైశ్యరాజు జనకమోహనరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గణపతిరావు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## కార్‌ప్రోతో టార్టెల్ వ్యాక్స్ ఇండియా ఒప్పందం

**అరసవిల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

అవార్డులు అందుకున్న చికాగో కేంద్రంగా కలిగిన కార్‌కేర్ కంపెనీ నేడు తమ కో-బ్రాండెడ్ కార్‌కేర్ స్టూడియోను ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో కార్‌ప్రో డిటైలింగ్ యాక్సరీ భాగస్వామ్యంతో ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ స్టూడియో 50-2-34/3, ఎన్‌హెచ్5 రోడ్డు, గాంధీనగర్, న్యూసత్యం జంక్షన్, విశాఖపట్నంలో ఉంది. అల్ట్రా మోడ్రన్ టార్టెల్ వ్యాక్స్ డిటైలింగ్ సాంకేతికతలు అత్యున్నత అర్హతలు శిక్షణ పొందిన వ్యక్తుల బృందం కలిగిన ఈ టర్టెల్ వ్యాకస కార్‌కేర్ స్టూడియో విస్తృత శ్రేణిలో కార్ డిటైలింగ్ సేవలు మరియు ఉత్పత్తులను ప్రత్యేకంగా కారు ప్రేమికుల వ్యక్తిగత అభిరుచులను తీర్చే రీతిలో తీర్చిదిద్దారు. కార్‌ప్రో తమతో పాటుగా సంవత్సరాల తరబడి నైపుణ్యవంతమైన కార్‌కేర్ మరియు డిటైలింగ్‌ను వైజాగ్‌లో అందిస్తుంది. ఇది టర్టెల్ వ్యాక్స్ యొక్క డిటైలింగ్ ఆవిష్కరణలు మరియు నైపుణ్యంను జతకూర్చి మహోన్నతమైన విలువను అత్యుత్తమ శ్రేణి నాణ్యత, కస్టమర్ సేవలతో అందిస్తుంది. టర్టెల్ వ్యాక్స్ కేర్ కార్ స్టూడి యో ఇప్పుడు ప్రొఫెషనల్ వాహన నిర్వహణ మరియు పరిశుభ్రత కోసం వినియోగదారుల డిమాండ్‌ను తీరుస్తుంది.

## బీసీ గర్జనకు బయలుదేరిన వైసీపీ శ్రేణులు

**హిరమండలం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మంగళవారం మండల కేంద్రమైన హిరమండలం నుంచి సుమారు 100 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విజయవాడకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం నిర్వహించే బీసీ గర్జనకు బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్‌లు సారధ్యం వహిస్తూ విలేకర్లుతో మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకత్వం నియోజకవర్గంలో చాలా అవసరమని మళ్లీ నియోజకవర్గంలో శాంతినే ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బీసీ కులాల పక్షపాతి సిఎం జగన్మోహన్‌రెడ్డి అని, రాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డి పాలనలో సుబిక్షంగా ఉన్నారని ఇలాంటి పాలన ఏ ముఖ్యమంత్రి గతంలో పాలించలేదని ఈ సందర్భంగా అన్నారు.

## మాకు ఇదేం ఖర్మ

**కంచిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని మాకు ఇదేం ఖర్మ అని ఇచ్చాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. మంగళవారం కంచిలి మండలం బూరగాం గ్రామంలో జగనన్న మాకు ఇదేం ఖర్మపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు జగన్ పరిపాలనపై వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో చాలా మంది జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని ఇచ్చిన హామీలు కొందరికే అందజేస్తున్నారని అన్నారు. రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, పాదయాత్రలో ఇచ్చిన హామీలు గాలికొదిలేసారని మహిళలకు ఎమ్మెల్యే తెలిపారు. ఒక మహిళ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ తమ గ్రామంలో నాటుసారా వ్యాపారం జోరుగా సాగుతుందని, మద్యం దుఖాణం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరడంతో అందరు నవ్వుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ బొడ్డు రాజేశ్వరి, అప్పారావు, చల్ల శాంతారావు, మాదిన రామారావు, జగదీష్ పట్నాయక్, బుడ్డెపు కామేష్‌రెడ్డి, బద్రి నగేష్, టి.వి.రమణ, గరిబుడ్డి మన్మధరావు, బొడ్డ రాంకుమార్, బొడ్డ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



జిల్లాలోని నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సవిత సమాజం ఉపాధ్యక్షుడు పట్నాన భాస్కరరావు అన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన సమావేశంలో ఈ పదవిలో భాస్కరరావుకు నియమించనబడిన నేపథ్యంలో మంగళ వారం కొత్తపేటలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసిందని అందుకు మనమంతా కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. టెక్కలి నియోజవకర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడుల నాయకత్వంలో మనందరం పని చేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో బొమ్మాళి కృష్ణారావు, రామదాసు, తెలగవలస శంకరరావు, కె.హరికృష్ణ, సిహెచ్.శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపాలకృష్ణుని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం

**పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



పాటపట్నం పశువైద్యశాలలో మంగళవారం గోపాలకృష్ణ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధక ఎడి మంచు కరుణాకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా విచ్చేసి గోపాలకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి అలంకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి జీవన విధానంలు, భక్తి మార్గాలు అత్యంత ప్రాధాన్యతతో కూడిన విషయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, గిరిజన సంఘ నాయకుడు జి.అప్పన్న, పి.మోహనరావు, గోకవలస రాము, పశువైద్యాధికారులు డాక్టర్ పి.అనిల్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ మౌనికలు పాల్గొన్నారు.

## సీతానగరం పాఠశాల తనిఖీ చేసిన ఎంఇఓ

**సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలంలోని సీతానగరం పాఠశాలను మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. అలాగే పాఠశాల రికార్డులను విద్యార్థుల అకడమిక్ స్టాండర్డ్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాడు నేడు ఫేజ్ 2లో భాగంగా అంగన్వాడీ భవనాన్ని పరిశీలించి పనులు వివరాలు అడిగి కున్నారు.

## సామూహిక గృహ ప్రవేశాలకు తక్షణమే కరెంట్ సప్లయ్

**జలుమూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలోని లింగాలవలస జగనన్న లేఅవుట్‌లో సామూహిక గృహాలకు తక్షణమే విద్యుత్ సప్లయ్‌ని ఇస్తున్నట్లు ఎఇ కనస్ట్రక్షన్ డోల విజయదుర్గ ఎఇ వారణాశి వెంకటేశ్వరరావు తెలిపారు. డిసెంబర్ 21 తేదీకి సిద్ధంగా ఉన్న ప్రతి ఇంటికి ఎలక్ట్రికల్ కనెక్షన్ ఇవ్వమని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముందుగా సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి పాతపద్ధతి ప్రకారం ఎలక్ట్రికల్ కనెక్షన్ ఇవ్వమని చెప్పారు. లేఅవుట్‌లో ఉన్న ఇల్లుకు మాత్రం ఒక్క రూపాయి కూడా చెలి ంచలకుండా సర్వీసు కనెక్షన్ ఇమ్మని ఆదేశించడం జరిగింది. ఇల్లు పూర్తయిన ప్రతి ఇంటి యజమాని యొక్క ఆధార్‌కార్డు, ఎలాట్మెంట్ లెటరు, కొత్త సర్వీసు కొరకు ధరఖాస్తు, సెల్ఫ్ డిక్లరేషన్ ఫారంతో పాటు ఒక ఫోటో తీసుకుని దగ్గరలో ఉన్న ఎనర్జీ అసి స్టెంట్‌కి ఇవ్వవలెను. ఎలక్ట్రికల్ ఆఫీసులోనే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉచితంగా కాంట్రాక్టర్‌తో మీటరు బోర్డు, సర్వీసు వైర్లు, డిపార్ట్‌మెంట్ స్టాండర్స్‌తో బిగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ పాగోటి లక్ష్మణరావు పాల్గొన్నారు.

### వైకాపా ఆగడాలపై టీడీపీ నిరసన

**ఆమదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

బీసీల అణిచివేత లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన జరుగుతుందని టీడీపీ అధ్యక్షుడు కూన రవికుమార్ విమర్శించారు. వైకాపా ప్రభుత్వ దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, ఆగడాలపై నిరసన తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సంద్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీల ఐక్యత వర్ధిల్లాలి, బీసీలపై దాడులు నశించాలి అని నినాదాలు చేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## జయహో బిసి మహాసభకు భారీగా పయనమైన కొత్తూరు వైకాపా నేతలు

**కొత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



నేడు విజయవాడలో జరగనున్న జయహో బిసి సభకు పాతపట్నం నియోజకవర్గం పరిధిలో ఉన్న కొత్తూరు మండల వైకాపా నేతలు మంగళవారం పెద్దఎత్తున పయనమయ్యారు. ఈ మేరకు కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ ప్రతినిధి కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి చింతాడ సూర్యనారాయణ, గోగుల వరప్రసాదరావు నాయుడు, పడాల లక్ష్మణరావుల నేతృత్వంలో మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సర్పంచ్, ఎంపిటిసి ప్రతినిధులు, వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా బయల్దేరి వెళ్లడం విశేషం. అంతకంటే ముందు గోగుల వరప్రసాదరావునాయుడు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. విజయవాడకు పయనమైన వారిలో గండివలస ఆనందరావు సొంత్యాన తమ్మినాయుడు, ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, కె.రమేష్‌బాబు, లోతుగెడ్డ జనార్ధన్, బి.తవిటినాయుడు, బర్రి గోవిందరావు, పంకజ్ దాస్, టి.కృష్ణ మోహన్ శివాజీ, సర్పంచ్ శిమ్మ మధు, వరహా లింగం, కె.నూకరాజు, వై.గోవిందరావు, పి.రామారావునాయుడు, నివగాం మాజీ ఎంపిటిసి రాడ రాజులతో పాటు మండలం నుంచి రెండు బస్సుల్లో సుమారు వంద మంది వైకాపా నేతలు, కార్ యకర్తలు బయల్దేరారు.

## అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పల్లెపల్లెకు అంబేద్కర్ ఆశయాలు



**కొత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నిమ్నజాతుల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ మేరకు కొత్తూరు మండలం కలిగాం గ్రామంలో అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కీ.శే.అలికాన చెంచునాయుడు జ్ఞాపకార్థం వారి తల్లి అలికాన లచ్చుమమ్మ చేతుల మీదుగా జ్యోతిని వెలిగించి పల్లెపల్లెకు అంబేద్కర్ భావజాలం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఆర్.ఆనందరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకువెళ్లి నిమ్న జాతుల్లో సామాజిక స్పృహను నెలకొల్పడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఐక్యవేదిక అధ్యక్షులు జె.తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలను చైతన్యపర్చడమే సంఘం ప్రధాన లక్ష్యమన్నారు. ఐక్యవేదిక జనరల్ సెక్రటరీ టి.రవి మాట్లాడుతూ అంబేద్కర్ మనకు కల్పించిన హక్కులకు గుర్తుగా ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఆయన యొక్క ఆశయాలను నెరవేర్చాలన్నదే మన అందరి లక్ష్యమన్నారు. ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కె.నాగభూషణరావు మాట్లాడుతూ అంబేద్కర్ నిమ్న జాతుల ఉద్ధరణ కోసం ఆయన చేసిన మహోపకారం మరువలేనిదని, ప్రతి ఒక్కరూ విద్యావంతులై సామాజిక అసమానతలు తగ్గించి చైతన్యవంతం చేయడమే అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశం అన్నారు. ఐక్యవేదిక మహిళా కార్యదర్శి వై.ఉషారాణిమాట్లాడుతూ స్త్రీలు విద్యావంతులూ చైతన్య వంతులు అయిననాడే సమాజంలో సామాజిక ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. కోశాధికారి అనిల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి గ్రామం భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు కె.క్రాంతికుమార్, బి.రామకృష్ణ, ఎస్.నారాయణరావు, విశ్రాంత ఎంఇఓ బొడ్డేపల్లి శ్రీనివాసరావు, మహేంద్ర కుమార్, భీష్మ, బయన్న, తులసిలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కొత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం మార్చాలనుకునే మూర ్ఖపు రాజకీయ నాయకులు దళితుల పట్ల పన్నాగాలు పన్నుటకు నిదర్శనమని అన్నారు. దళిత ఉద్యమ కార్యకర్త ముగడ మహేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో ఎస్సీ ఎస్టీ, బిసిలకు ఉద్యోగ కల్పనలో నాయకులు వివక్ష చూపుతున్నారని రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. కొత్తూరు వైకెపి ఎపిఎం తర్లి త్రినాధమ్మ, రాజ్ శ్రీనివాస్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ గుడబండి సింహాచలు సంయుక్తంగా వందన సమర్పణ గావించారు. అంతకంటే ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత నేతలు డి.జయమ్మ, బి.గుమ్మయ్య, ఎం.రమేష్‌బాబు, తొంపల తిరుపతిరావు, వడమ శ్రీనివాసరావు, కామక త్రినాధరావు, ఎస్సీ బాలురు బాలికల వసతి గృహాల వార్డెన్లు పి.ఉమాశంకర్, స్వర్ణమణి, హాస్టల్ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు భూమిపూజ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో రోడ్డునిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. పప్పలవీధి నుండి మంగళవారంపేట జంక్షన్ వరకు రూ.2.50లక్షలు 14వ ఆర్థిక సంఘం బేసిక్ గ్రాంట్ నిధులతో ఈ రోడ్డు పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, సుగ్గు ప్రేమ్‌కుమార్, పి.తేజేశ్వరరావు, లాబాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల ఆర్థికాభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

పంచాయతీల ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఎంపిడిఓ కె.రామారావు కోరారు. ప్రభుత్వ పథకాలు ఈ.గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో పొందుపర్చేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బందికి జీపీడీపిపై శిక్షణ ఇచ్చారు. సచివాలయం రెండవ బ్యాచ్ వెల్ఫేర్ అసిస్టెంట్లతో శిక్షణ ఇచ్చారు. ఉపాధిహామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది కూడా శిక్షణలో పాల్గొన్నారు. ఎంపిపి బోర పుష్ప, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, జెడ్పీటిసి ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మొదటి రోజు 134 మంది పాల్గొన్నారు.

## లింగ వివక్ష విడనాడాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



లింగ వివక్ష విడనాడాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు డి.పార్వతి అన్నారు. ఆడ, మగ తారతమ్యం లేకుండా సమ దృష్టితో చూడాలని కోరుతూ వైఎస్సార్ క్రాంతిపథం ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, మోహనరావు, మోహిని, విష్ణుబాబు, గ్రామసంఘ అధ్యక్షులు, విఓలు పాల్గొన్నారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్





**కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బాంధవుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప రాజనీతిజ్ఞుడని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన 66వ వర్ధంతిని పురస్కరించుకుని మండల పరిషత్ వాణిజ్య సముదాయాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికవేత్తగా, న్యాయకోవిదుడుగా, అంటరానితనం నిర్మూలనకు అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు బోకర జడ్డన్న, దువ్వారపు సింహాచలం, యలమంచిలి ఎంపిటిసి హనుమంతు గోవిందరావు, మండల బూత్ కమిటీ ఇన్‌చార్జ్ ఎస్.వినోద్, కూన మల్లేసు, వార్డెన్ దేవాది రామారావు, కరజాన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ రూపకర్త

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహనీయుడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, మాజీ ఎఎంసి అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గుండు లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, శిమ్మ సింహాచలం, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కె.అచ్చెన్నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సర్వే త్వరితగతిన పూర్తి చెయ్యాలి



పార్వతీపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

ఆశా డే కార్యక్రమం సంధర్భంగా ఈరోజు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పెదం కలాం, సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. చిన్న పిల్లల శ్వాస కోశ వ్యాధులకు చెందిన శాన్స్ ప్రోగ్రాం గురించి వివరిస్తూ ఐదు సం. లోపు పిల్లల ఆరోగ్య సర్వే త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాన్స్ యాప్ లో వివరాలు నమోదు చేయాలని, లెప్రసీ సర్వే లో లక్షణాలు గుర్తించిన వారికి వెంటనే ట్రీట్మెంట్ ఇచ్చి పర్యవేక్షణ చేయాలని మరియు సర్వే వివరాలు ఎల్సిడిసి యాప్‌లో నమోదు చేయాలని, గర్భిణీల నమోదు ప్రక్రియ మొదటి మూడు నెలల్లో పే జరగాలని, కాన్పుల మధ్య నిర్ణీత సమయం వుండాలని అందుకు అంతర, పిపిఐయుసిడి పద్ధతులపై వారికి అవగాహన కల్పించాలని, ప్రతి నెల 9న ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే పిఎమ్ఎస్ఎమ్ఎ కార్యక్రమానికి గర్భిణీలు అందరూ వచ్చి పూర్తి స్థాయిలో పరీక్షలు, తనిఖీలు చేపట్టేలా చూడాలని వీటన్నిటి ద్వారా మాతృ శిశు మరణాలు లను నివారించవచ్చని వివరించారు. గర్భిణిలకు అందే పిఎమ్ఎమ్‌వివై పథకానికి అందరూ నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం పూర్తి స్థాయిలో నిర్వహించి అవగాహన కల్పించాలని మరియు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన వారిని ఆరోగ్య పర్యవేక్షణ చేసి ఎఎన్ఎమ్ యాప్‌లో నమోదు చేయాలని, అదేవిధంగా కదలలేని స్థితిలో వున్న వారి గృహ సందర్శన చేసి పూర్తి స్థాయిలో ఆరోగ్య పర్యవేక్షణ జరపాలని డిఐఒ జగన్మోహన్ సూచించారు. తదుపరి బూర్జ గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.రాధా కాంత్, డా. శిరీష, డా. ఉషారాణి సూపర్ వైజర్స్, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన కల్పించాలి : కలెక్టర్ సూర్యకుమారి



గంట్యాడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ ఏ సూర్యకుమారి ఆదేశించారు. మండలం లోని కొర్లాం గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియను, ఓటర్ల నమోదును పరిశీలించారు. ఎమ్మెల్సీ ఓట్లకు దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే ఓటు వచ్చేలా చేయాలని అన్నారు. బిఎల్ఓ లతో మాట్లాడి ఓటర్ల నమోదు ఇతర అంశాలపై ఆరా తీశారు. 17 ఏళ్లు వారితో కూడా ఓటు కోసం దరఖాస్తు చేయించాలని సూచించారు. అనంతరం గంట్యాడలో గల తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు పౌష్టిక ఆహార పంపిణీ పై సిబ్బందిని ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న భోజనాన్ని లబ్ధిదారులకే తీసుకునేలా చూడాలన్నారు. రక్త హీనత నివారణకు తప్పనిసరిగా ఫోర్ట్ ఫైవ్ బియ్యాన్ని వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం పై ప్రశ్నించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని గోనెసంచెలు రావడం లేట్ అయితే రేషన్ డీలర్ల వద్ద నుండి వద్ద నుండి తీసుకోవాలని ఆమె పౌర సరఫరా అధికారులకు సూచించారు. పన్ను వసూలు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ స్వర్ణ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో బానోజీ రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షుడిగా జలపారి శివ



పూసపాటిరేగ, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

పూసపాటిరేగ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడిగా జలపారి శివను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని వైసిపి నాయకులు అరాచకాలను అవి నీతి పనులను ఎండగడతామని చెప్పారు రాష్ట్రంలో అవినీతిరహిత పాలన కోరుకునేవారు వచ్చే ఎన్నికలలో పవన్ కళ్యాణను గెలిపిం చుకునే బాధ్యత ప్రతి ఓటర్ పైన ఉందని పార్టీ మండల అధ్యక్షుడు జలపారి శివ పేర్కొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి



బొబ్బిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

అంబేద్కర్ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్వీ ఎస్‌కెకె రంగారావు( బేబి నాయన) ఆధర్యంలో నిర్వహించారు. ముందుగా స్టేట్‌బ్యాంకు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతం ఆయన కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ ఉన్న పరిసరాలను అబివృద్ధి చేయాలని బొబ్బిలి మున్సి పాలటీవారిని కోరారు. మీరు చేయని పక్షంలో మీము చేస్తామన్నారు. అంబేద్కర్ ఆశయ సాధకు మనమందరం కృషిచేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో పట్టణంఅద్యక్షదు రాంబర్కి శరత్, రౌతు రామమూర్తినాయుడు, గెంబలి శ్రీనివాసరావు, సుంకరి సాయిరమేష్, గుంట తాతబాబు, కాకాలవెంకటరావు,తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు



గరివిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

అంబేద్కర్ వర్ధంతి వేడుకలు గరివిడిలో ఘనంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ విగ్ర హానికి జనసేన నాయకుడు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవల్ని ఈ సందర్భంగా వారు కీర్తించారు. డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా కార్యక్రమాలు వద్ద జనసేన, వైకాపా నేతలు పాల్గొన్నారు. కొగా దళిత సంఘ నాయకులు టొంపల సంజీవి, గుంటుబారిక లక్ష్మణ, దమరసింగి పోలీసు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. అంబేద్కర్ సేవలను మననం చేసుకుని, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి, మేధావి అంటూ దళిత నేతుల స్మరించుకున్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



మెరకముడిదాం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66 వర్ధంతి సందర్భంగా ఇవాళ అంబేద్కర్ కాలనీ మెరక ముడిదాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి విజయనగరం జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రేగడి లక్ష్మణరావు ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి నిరంతరం జనసేన పార్టీ అదినాయకుడు పవన్ కల్యాణ్ కృషి చేస్తూ ఆయన అడుగుజాడల్లో మేమునడుస్తూ సమసమాజ స్థాపన కోసం నావంతు సహాయం చేస్తూ జనసేన పార్టీ అంబేద్కర్ సిద్దాంతాలతోనే నడుస్తుందని పవన్ కల్యాణ చెప్పడం జరిగింది. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సిద్దాంతాలను ముందు తీసుకెళ్లడంలో పవన్ ముందున్నారన్నారు.

# గృహనిర్మాణ ప్రగతిపై కలెక్టర్ ఆగ్రహం

### – గుంకలాం జగనన్న కాలనీ సందర్శన



విజయనగరం (ప్రభాత వార్త) :

గుంకలాం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ ఎ.సూర్యకుమారి అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె మంగళవారం ఆకస్మికంగా కాలనీని సందర్శించారు. ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా కాంట్రాక్టుకు ఇచ్చిన ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుండటంపై, సంబంధిత ప్రాజెక్టు మేనేజరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మేస్త్రీలను, పనివారిని ఎక్కువమందిని వినియోగించి, ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇటుకల తయారీ యూనిట్‌లో ఉత్పత్తి పెంచాలని, నాణ్యత ఎక్కడా తగ్గకుండా చూడాలని సూచించారు. కాలనీలో పునాదుల స్థాయిలో నిలిచిపోయిన ఇళ్లపై, గృహనిర్మాణ శాఖాధికారులను ప్రశ్నించారు. వాటిని వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. దీనికోసం వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని, వారి ద్వారా, లబ్దిదారులను చైతన్య పరచాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి ఎన్‌వి రమణమూర్తి, డిఇ రంగారావు, ఎఈ శ్రీనివాసరావు, ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ పనుల్లో అవకతవకలపై కోర్టుకు వెళ్తాం

### – మాజీ ఎమ్మెల్యే డాక్టర్ అప్పలనాయుడు



గజపతినగరం, డిసెంబరు 6 ప్రభాతవార్త :

గజపతినగరంలో జాతీయ రహదారికి ఇరువైపుల జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో అవకతవకలపై కోర్టుకు వెళ్లనున్నట్లు టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు వెల్లడించారు.రోడ్డుపనుల్లో అవకతవకలపై నిరసనగా జాతీయ రహదారిపై మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆర్ అండ్ బి అధికారులు పంపించిన వ్యక్తి తిరిగి కొలతలు వేయగా అక్రమాలు నిర్ధారణ అయ్యాయని అప్పలనాయుడు చెప్పారు. ఈ సందర్బంగా డాక్టర్ అప్పల నాయుడు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో పారదర్శకత లోపించిందని, టిడిపి నాయకులు ఉన్న చోట 53 అడుగుల వెడల్పు చేశారని, వైసిపి నాయకులు ఉన్న చోట 47 అడుగులు మాత్రమే వేశారని తెలిపారు. ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య కనుసన్నల్లో నడుస్తూ అధికారులు అడ్డదిడ్డంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసిపి మద్దతు దారుల కోసం అధికారం దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకునేదిలేదని, అభివృద్ధికి తాము ఎప్పుడూ అడ్డుకాదని స్పష్టం చేశారు.

## దేశ ప్రజలు అంబేద్కర్‌కు రుణపడి ఉంటారు : ఎంపిపి ప్రమీల



గుర్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత అంబే ద్కర్‌కు దేశప్రజలు రుణపడి ఉంటా రని ఎంపిపి పొట్నూరు ప్రమీల అన్నారు. స్థానిక మండల పరిధిలోని ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి ప్రమీల, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ కళ్యాణి, జిల్లా ఎ.ఐ.ఎమ్ కన్వీనర్ కెల్ల బీమారావు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలో ఏ దేశంలో లేని రాజ్యాంగాన్ని మన దేశానికి అందజేశారని పేర్కొన్నారు, దేశ ప్రజలందరూ అంబేద్కర్ కు రుణపడి ఉంటారని అన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాలు ఈ రోజు తలెత్తుకు తిరుగుతున్నామంటే దానికి అంబేద్కర్ కారణమని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాజ్యాంగస్ఫూర్తితో ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఏఐఎమ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ బాట అనుసరణీయం



గరుగుబిల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

అంబేద్కర్ 66వ వర్ధంతి సంద ర్భంగా మంగళవారం గరుగుబిల్లి మండలం లక్ష్మణాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలు నేటికీ పూర్తిగా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వం నేటికీ కలగానే మిగిలిపోయిందని, రోజురోజుకీ దేశంలో ఆర్థిక సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం పరిపాలిస్తున్న పాలకవర్గాఉ బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ఈ వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేసే ప్రయత్నాలు నామమాత్రంగనే మిగిలిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దూసి తిరుపతి, కుప్పిలి శ్రీనివాసరావు, పుచ్చల గోపాల్, యాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## 'వనభోజనం' సామాజిక ఐక్యతకు దోహం

### – నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు

### – జరజాపుపేటలో ఘనంగా 'నల్లి' వారి వనభోజనం



నెల్లిమర్ల, డిసెంబరు 6 ప్రభాతవార్త :

వనభోజన సాంప్రదాయం సామాజిక ఐక్యతకు దోహద పడుతుందని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. జరజాపుపేట గ్రామానికి చెందిన నల్లి వారి కుటుంబీకులు ఏర్పాటు చేసుకున్న వనభోజన కార్యక్రమానికి రామారావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18వ వార్డు కౌన్సిలర్ నల్లి కృష్ణవేణి, శ్రీను దంపతులతో పాటు పలువురు అతిధులను రామారావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ వనభోజన కార్యక్రమాల సాంప్రదాయం పురాతన మైనదని అన్నారు.ఈ సాంప్రదాయాన్ని భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత ఈ తరం పెద్దలపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందర్ని అలరించాయి.నల్లి బంగారు చంద్రశేఖర్, నల్లి శ్రీను, శివ, దుర్గారావు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకుడు అవనాపు విజయ్,రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి,గ్రామ పెద్దలు తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, మద్దిల శ్రీను, ఎం.ఎం.నాయుడు,కనకల హైమావతి, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు,టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్,నల్లి వెంకటరమణ,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, కిక్ బాక్సింగ్ కోచ్ కాళ్ల మహేష్, గరివిడి ఎంఇఒ పోలుబోతు రామారావు,రిటైర్డ్ ఉపాధ్యాయుడు బొలే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 07 డిసెంబర్ 2022

# ప్రజారోగ్య విభాగంలో ప్రక్షాళనకు శ్రీకారం

### – సక్రమంగా పని చేయని రెగ్యులర్ కార్మికుల ఇంక్రిమెంట్లు నిలుపుదల

### – వైట్ కాలర్, బినామీ కార్మికులు ఏరివేతకు రంగం సిద్ధం

'వార్త'కు స్పందన



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

విజయనగరం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో ప్రక్షాళనకు కమిషనర్ శ్రీరాములునాయుడు నడుం బిగించారు. ఈ విభాగంలో నెలకున్న పరిణామాలు పరిస్థితులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఏయే సర్కిళ్ళలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, వాహనాలు ఎన్ని ఉన్నాయి తదితర అంశాలపై ఆరా తీశారు. నగరం పరిశు 'భ్రమేనా'? అనేశీర్షికతో గత నెల 15వ తేదీన వార్తలో వచ్చిన వార్త పాఠకులకు తెలిసిందే. దీనిపై స్పందించిన కమిషనర్ శ్రీరాములునాయుడు ప్రజారోగ్య విభాగం శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సక్రమంగా పని చేయని రెగ్యులర్ కార్మికుల ఇంక్రిమెంట్లను నిలుపుదల చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి రికార్డులను నిర్వహించాలని ఎఫ్–1 గుమస్తా సి.హెచ్.వి.ఎం గాంధీని ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీరాములునాయుడు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు దిశనిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రజారోగ్య విభాగానికి చెందిన కార్మికుల డిప్యుటేషన్ల రద్దు, బినామీ కార్మికుల ఏరివేతపై దృష్టిసారించాలని చెప్పారు. దీనికి సంబంధించి సర్కిల్ వారీగా పర్మినెంట్, బినామీ కార్మికులను బుధవారం నుంచి గుర్తించేందుకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. నిజంగా పర్మినెంట్ కార్మికుడు అనారోగ్యానికి గురైతే అలాంటి వారి స్థానంలో వేరే కార్మికుడుని పనిలో పెట్టుకోవడానికి వెసులుబాటు కల్పించాలని ప్రతిపాదించారు. అయితే అనారోగ్యానికి గురైన కార్మికుడు తప్పనిసరిగా మెడికల్ రిపోర్ట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. పారిశుద్ధ్యవిభాగంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు వేరే కార్మికులను పనుల్లో పెట్టుకోవడం కుదరదని కమిషనర్ శ్రీరాములునాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, రవిశేఖర్‌నాయుడు, రమేష్‌రెడ్డి, రామారావు, అంజిబాబు, ఎన్విరాల్‌మెంటు ఇంజనీరు సి.హెచ్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లమ్మ వారి ఆలయ అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం (ప్రభాత వార్త) :

ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లమ్మ వారి ఆలయ అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. మంగళవారం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవంగా అలరారుతున్న పైడితల్లమ్మ ఆలయ విస్తరణకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల వారు అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. దీంతో ప్రభుత్వం అప్పట్లో ప్రకటించిన పరిహారం కన్నా ప్రస్తుతం ఉన్న రేట్లు ప్రకారం పరిహారాన్ని రాబట్టి వారికి అందజేయడం జరిగిందన్నారు. మంగళవారం ఖాదీ వస్త్రాలయం వారికి నష్టపరిహారం కింద చెక్కును అందించామన్నారు. త్వరలోనే మంత్రి బొత్స సత్యనారాయణ సూచనలతో అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా ప్రభావంతో పైడితలమ్మ జాతరకు భక్తులను అనుమతించలేదని గుర్తు చేశారు. ఈసారి పండగకు భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుందన్న ఉద్దేశంతో విఐపి పాసులను కూడా రద్దు చేశామన్నారు. సామాన్య ప్రజలకు అమ్మవారి దర్శనం సౌలభ్యంగా ఉండాలన్న రీతిలో చేసిన ఏర్పాట్లకు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. అయితే మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు పైడితలమ్మ జాతరలో గేటుకు తాళం వేశారన్న విషయమై పదేపదే తనపై విమర్శలు గుప్పిస్తున్నారని, ఇది ఆయనకు తగదన్నారు. వాస్తవంగా జాతర విఐపి పాసులు రద్దు చేసినప్పటికీ వీఐపీ గేటులో మిగిలిన లైన్లు కన్నా ఎక్కువ మంది ప్రజలు ఉండడం గమనించి బాధ్యత గల వ్యక్తిగా విఐపి గేటుకు తాళం వేశానని, ఇది తప్పా అని ప్రశ్నించారు. దీని ఫలితంగానే సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం భాగ్యం సులభతరంగా లభించిందన్నారు. తమ నేతలకు, కార్యకర్తలకు విఐపి గేటు ద్వారా దర్శనం జరగలేదన్న ఆక్కసుతో తనపై పదే పదే విమర్శలు చేస్తున్నారన్నారు. వాస్తవాన్ని ఇప్పటికైనా గ్రహించాలని, లేనిపోని అవాస్తవాలను మాట్లాడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కిషోర్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు అచ్చిరెడ్డి, పతివాడ వెంకటరావు, వేత్స శ్రీనివాసరావు, చిల్ల పుష్ప, గంధం లావణ్య, బలివాడ పార్వతి, రామ్ సింగ్ సూరమ్మ, పార్టీ నాయకులు బలివాడ కాశి, గంధం హరిబాబు, చిట్టెల రాంబాబు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ఆర్డర్ రద్దు..! టెండర్ ప్రక్రియకు పిలుపు..!

విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

నగరంలో చికెన్,మటన్ వ్యర్థాలను తరలించేందుకు ఇచ్చిన తాత్కాలిక వర్క్ఆర్డర్‌ను రద్దు చేయాలని నగరపాలక సంస్థ అధికారులు నిర్ణయించారు. ఈమేరకు బహిరంగ నోటీసు ద్వారా టెండర్ పిలవాలని ప్రతిపాదించారు. చికెన్, మటన్ వ్యర్థాల తరలింపునకు సంబంధించి ఇచ్చిన వర్క్ఆర్డర్‌పై సోమవారం సాయంత్రం జరిగిన నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యుడు ఎస్.వి.వి.రాజేశ్వరరావు (రాజేశ్) నిలదీశారు. ఏ అధికారంతో వర్క్ఆర్డర్ ఇచ్చారని ప్రశ్నించారు. దీంతో పునరాలోచనలో పడిన అధికారులు మంగళవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో జరిగిన సమావేశంలో దీనిపై కమిషనర్ శ్రీరాములు నాయుడు చర్చించారు. ఈ మేరకు వర్క్ఆర్డర్‌ను రద్దు చేసి టెండర్‌ను పిలవాలని ఆదేశించారు.

## ఓటు హక్కు వజ్రాయుధం : వీసీ జీఎస్ఎన్ రాజు



విజయనగరం, డిసెంబరు 6 ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య దేశాల్లో ప్రజలకు ఓటు హక్కు ఓ వజ్రాయుధం వంటిదని సెంచూరియన్ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాల మేరకు మంగళవారం ఆ యూనివర్శిటీలో ఎస్‌బిసిసి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి వైస్ చాన్సలర్ రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. అనంతరం ట్రయినీ డిప్యూటీ కలెక్టర్ శ్రీకర్‌తో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో శ్రీకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందడుగు వేయాలని అన్నారు.కష్టపడి చదవడంతో పాటు స్మార్ట్ వర్క్ పద్ధతులను అనుసరించాలన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ పిఎస్‌వి రమణా రావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, పారా మెడికల్ డీన్ డాక్టర్ లక్ష్మీనరసింహాచార్యులు, ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ, డాక్టర్ సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

